విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అంగన్‌వాడీల సమస్యలు

వెంటనే పరిష్కరించాలి

గన్నవరంలో అంగన్‌వాడీల దీక్షకు సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర-గన్నవరం : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గన్నవరం సీడీపీఓ కార్యాలయంలో గన్నవరం సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 10వ రోజున రిలే నిరాహార దీక్షకు సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు హక్కుల కోసం పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 రోజులుగా సమ్మె చేస్తుంటే పట్టించుకోని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో అంగన్వాడీల ఆగ్రహానికి ప్రభుత్వం కూలి పోతుంతుందని హెచ్చరించారు. పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్రజోషి మాట్లాడుతూ ఎమ్మెల్యేలకు పెంచిన జీతాలు అంగన్వాడీ కార్యకర్తలు అడుగుతున్న న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పట్టించకపోవటం జగన్ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కట్టవరపు విజయరావు, ఎస్ మోహన్‌రావు, సిహెచ్ భవాని ప్రసాద్, శేషగిరిరావు, ఆర్ రాజేష్, సిహెచ్ వెంకటేశ్వరవు, కె మోహన్‌రావు, విశ్రాంతి అధ్యాపకులు గన్నే వెంకట్రావు సీపీఎం నాయకులు కె వెంకటేశ్వరరావు, తాతాబాయ్, రమాదేవి, సాంబ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంగనవాడి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గురువారం అన్నారు. గత పది రోజులుగా తమ సమస్యల పరిష్కారం కొరకు నిరవధిక సమ్మెలో భాగంగా రోజుకొక రకముగా నిరసన తెలుపుతున్న శిబిరం వద్దకు ఎమ్మెల్యే వచ్చి అంగనవాడి కార్యకర్తలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అంగనవాడి సమస్యలు ప్రశాంతంగా విని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారని పెదపారుపూడి మండల అంగనవాడి కార్యకర్తల యూనియన్ అధ్యక్షురాలు ఎస్ జ్యోతి వివరించారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యత

ట్యాబుల పంపిణీలో జెడ్పీ చైర్‌పర్సన్ హారిక

విశాలాంధ్ర-పామర్రు/ మచిలీపట్నం : రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. గురువారం పామర్రు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఉచిత టాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్, కలెక్టర్ పి రాజాబాబు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు, 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 331 పాఠశాలలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు బాలురు 6068, బాలికలు 6030 మొత్తం 12098 మందికి ట్యాబులు ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ దీపం ఒక గదికే వెలుగునిస్తుంది, కానీ చదువు ప్రపంచానికి వెలుగునిస్తుందని, ఇది గ్రహించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్తు ద్వారా ఉమ్మడి కృష్ణ పరిధిలో 35 వేల మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలలను అంతగా ఆదరించే వారు కాదని అన్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం వల్ల అడ్మిషన్లు పెరిగాయని, ముఖ్యంగా ఆడపిల్లలకు పాఠశాలలో టాయిలెట్ సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో బాలికల హాజరు శాతం పెరిగిందన్నారు. బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబులు ధనికులకే కాదు పేద విద్యార్థులకు కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ట్యాబులు ద్వారా విద్యార్థులు డిజిటల్ విధానంలో మరింత మెరుగ్గా పాఠ్యాంశాలను అర్థం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించుటకు దోహదం చేస్తుందన్నారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేయడంతో, చదువు పట్ల ఆసక్తి పెరిగి విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయని అన్నారు. వీటిని చక్కగా ఉపయోగించుకుని విజ్ఞానం సముపార్జించుకుని, పోటీ ప్రపంచంలో రాణించాలని ఎంపి విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చి డిజిటల్ విద్య విధానానికి నాంది పలికారని, నాడు- నేడు క్రింద పాఠశాలల్లో ఎన్నో సదుపాయాలు, వసతులతో నాణ్యమైన విద్యకు శ్రీకారం చుట్టారని అన్నారు. ట్యాబ్ ల ద్వారా టెక్నాలజీ అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ఈ ట్యాబ్లు విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. ఉప విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు సభకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎంపీపీ అశోక్, జెడ్పీటిసి కూనపరెడ్డి స్వరూపరాణి, ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు, జెడ్పిసిఈఓ జ్యోతి బసు, సమగ్ర శిక్ష ఏపీసి రాములు నాయక్, పామర్రు నియోజకవర్గ పరిధిలో పలువురు ఎంపీపీలు, జడ్పిటిసిలు, గ్రామ సర్పంచ్లు స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక మండల అధికారులు పాల్గొన్నారు.

సర్వశిక్ష అభియాన్ సిబ్బంది

కలెక్టరేట్ వద్ద దీక్ష

విశాలాంధ్ర-కూచిపూడి : తమ న్యాయమైన కోర్కెల పరిష్కార కోసం ఈనెల 16 నుంచి 19 వరకు పెన్ డౌన్ తో విధులు బహిష్కరించిన సర్వ శిక్ష అభియాన్ లో కొంతమంది జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఈనెల 20 నుంచి రెండు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు తరలి దీనిలో భాగంగానే గురువారం కూడా మొవ్వ మండల సిబ్బంది పాల్గొన్నారు.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు మంజూరైన ట్యాబుల కార్యక్రమానికి గౌర్హజరయ్యారు. మండలంలో ఆరుగురు సి ఆర్ పి లు, డీఈవో, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మాత్రమే ఈ సమ్మెలో పాల్గొంటుండగా, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, ఐఈఆర్టి, మెసెంజర్లు మాత్రం సమ్మెకు హాజరు అవలేదు.

రైతులు యాంత్రీకరణకే మొగ్గు

బురదలోనూ వరికోతలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : మిచౌంగ్ తుఫాన్‌తో మునిగిపోయిన పంట పొలాలను రైతులు యాంత్రీకరణ ద్వారా కోతలు కోస్తున్నారు. కూలీల ద్వారా కోతలు కోసేందుకు రైతులు ముందుగా ఆశక్తి చూపినప్పటికి ఎకరానికి 13 నుండి 16 వేల రూపాయలు ఖర్చు అవుతుండటంతో పెట్టుబడులు పెట్టలేక యాంత్రీకరణ వైపు దివిసీమ రైతాంగం మొగ్గు చూపుతున్నారు. కోతలు కోయడానికి ఎకరానికి 8 వేల నుండి 10 వేల రూపాయలు కూలీలు ఆశిస్తుండగా రెండు లేక మూడు పర్యాయాలు పనలు తిరగవేసేందుకు మరో ముడు వేలన్నర కుప్పలు వేసేందుకు 5 వేల రూపాయలు హెచ్చించి రావాల్సి ఉండటంతో రైతులు ఎకరానికి యాంత్రీకరణ ద్వారా 7 వేల రూపాయల పెట్టుబడితో నూర్పుళ్ళుమ సైతం నూరుస్తున్నారు. యాంత్రీకరణకు గంటకు 3 వేల రూపాయలు కాగా, బురదలో యాంత్రీకరణ ద్వారా కోసేందుకు ఎకరానికి 2 గంటల సమయం పట్టాల్సి రావడంతో ఆరువేలన్నర నుండి ఏడు వేల రూపాయల వరకు ఎకరం పంట పొలం రైతులు నూరుస్తున్నారు. యాంత్రీకరణ ద్వారా రైతులకు 8 నుండి 10 వేల రూపాయలు మరియు సమయం కూడా ఆదా అవ్వడంతో రైతాంగం యాంత్రీకరణకే మొగ్గు చూపుతున్నారు. వాతావరణం అనుకూలంగా మరొక 10 రోజుల పాటు కొనసాగితే 90 శాతం పైగా రైతులు గట్టెక్కే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలుపుతున్నారు.

విద్యలో విప్లవాత్మకమైన మార్పులు

విశాలాంధ్ర-ఘంటసాల : భారతదేశ చరిత్రలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో బైజూస్ ట్యాబులను ఎమ్మెల్యే చేతులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి విద్యను అందించి, భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగి తద్వారా పేదరిక రూపుమాపాలనే లక్ష్యంతో పని చేస్తున్న వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు క్యాపిటల్ పంపిణీ చేయడం ద్వారా రకరకాల వీడియోలు చూసి గేమ్ లు ఆడుతూ పక్కదో పడుతున్నారని కొన్ని పత్రికలు అర్థం లేని కథనాలు రాయడం బాధాకరమన్నారు. ఘంటసాల మండలానికి సుమారు రూ.70.60 లక్షల విలువైన 214 ట్యాబులు అందిస్తుండగా, అవినిగడ్డ నియోజకవర్గం మొత్తం రూ.5.40 కోట్ల విలువైన ట్యాబులను 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఎంపీపీ వేమూరి రజినీ కుమారి, ఘంటసాల, తెలుగురావుపాలెం సర్పంచులు బి.వెంకటేశ్వరమ్మ, రాచూరి ప్రసాద్ బాబు, ఎంపీడీఓ టి.అనూహ్య, మండల పరిషత్ ఏవో కేజే శ్రీనివాస చంద్, ఎంఈఓలు ఎస్.శివ శంకరరావు, ఎండి మోమిన్, ఈఓపిఆర్డీ జి.కిషోర్, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వరరావు, ఎస్సై కె.శ్రీనివాసు, ఘంటసాల, శ్రీకాకుళం, గోగినేనిపాలెం హైస్కూల్స్ హెచ్.ఎమ్ లు శ్రీరంగవల్లి, అనుపల్లవి భువనేశ్వరి, తమ్మన వేణు గోపాలరావు, ఘంటసాల, కొత్తపల్లి, పిఎసిఎస్ చైర్ పర్సన్లు వేమూరి రత్నశేఖర్, తాతినేని వెంకట కృష్ణారావు, వైఎస్సార్సీపీ నేతలు పడమటి వీరకుమార్, పాల సోమేశ్వరరావు, చుట్టూరి రమేష్, సుధాకర్, మూల్పురి వెంకయ్య, ఆకురాతి భాస్కరరావు, కొండేటి సురేష్, సోమసుందరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు లేక నీటి కొరత

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని కూరాడ గ్రామంలో పంచాయితీ నీటి బోర్లు పాడయ్యి గత రెండు రోజుల నుండి పంచాయితీ మంచి నీటి కుళాయిల నుండి నీటి సరఫరా లేకపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు . గ్రామ ప్రధాన అవసరాలలో ఒకటైన త్రాగునీరు కల్పించాల్సిన పంచాయితీ అధికారులు ఈ విషయంపై ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సంవత్సరం సంవత్సరం కచ్చితంగా వచ్చి తమ వద్ద నీటి పన్ను, నీటి కుళాయి పన్ను కట్టించుకుంటున్న ఈ పంచాయితీ అధికారులు తమకు ఈ పరిస్థితుల్లో ఎలాంటి నీటి సౌకర్యాలు కల్పించకపోవడం పై ప్రశ్నించగా పంచాయితీలో నిధులు లేవని,పై అధికారులకు సమస్య గురించి తెలియజేశాం అని త్వరలోనే నీటి సరఫరా కల్పిస్తాం అని సమాధానం ఇస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ ఇబ్బందిని గుర్తించి వాటర్ ట్యాంకులను ఏర్పాటు చెయ్యాలని కోరారు.

రక్తదానంలో పాల్గొన్న మంత్రి జోగి

విశాలాంధ్ర-బంటుమిల్లి : సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను బంటుమిల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల పార్టీ కన్వీనర్ సుజ్ఞానం మహేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైయస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత యువత రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ రక్తదానం చేసిన యువతను పలకరించి అభినందించారు. అనంతరం పెద్ద ఎత్తున భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మట్ట నాగబాబు, తిరుమాని శ్రీనివాసరావు, మలిశెట్టి రాజబాబు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ, ఎంపీపీ వేలివేల చినబాబు, కందుల నాగేశ్వరరావు, బొమ్మిడి నాగార్జున తదితరులు ఉన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 17న అమరావతిలో జరిగిన ఇంటర్ నెషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో గుడివాడ డా॥ కె.కె ఆర్ గౌతమ్ విద్యార్థులు వివిధ కేటగిరిలో విజయం సాధించి బంగారు, వెండి పతకాలు సాధించినట్లు ప్రిన్సపల్స్ సత్యారామ్, లక్ష్మీ ప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు బి.జశ్వంత్, బి.భువనేశ్వర్‌చౌదరి, టి.అక్షయ్‌కుమార్, కె.వేదశ్రీకుమార్‌లు ప్రథమ స్థానంలో నిలచి బంగారు పతకాలు సాధించారన్నారు, ఆర్.త్రిదార్థ్ ద్వితీయ స్థానంలో నిలచి వెండి పతకం సాధింనట్లు తెలిపారు. అనతరం విద్యార్థులు, కోచ్ ఎస్.వెంకటేశ్వరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

రక్తదానంకు విశేష స్పందన : కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక శరత్ థియేటర్ ఆవరణలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదానానికి విశేష స్పందన లభించిందని, 50 వరకు రక్తదానంలో పాల్గొన్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. సీఎం జగనమోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైకాపా నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, యువత ఆధ్వర్యంలో రక్తదానం శిభిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ సీఎంగా జగన్ ప్రతి పుట్టినరోజును ప్రజల మధ్య చేసుకోవడం సంతోషకరమని, ఈ ఏడాది కూడా గిరిజన ప్రాంతంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం ముదావహమన్నారు. వచ్చే ఏడాది కూడా సీఎంగా ప్రజల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకునేలా, భగవంతుని, ప్రజల ఆశీస్సులు జగన్‌కు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం, వైసీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలకాంత్, కార్యదర్శి మమిళ్ళ ఏలిషా, సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, నాయకులు పాలేటి చంటి, వెంపటి సైమన్, ఏలేటి విలియం జోషి, మాదాసు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వరుస విజయాలతో మున్సిపల్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుడివాడ : ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలోను ముందుంటారని విజయవాడలో జరిగిన కళోత్సవంలో జరిగిన ఏకపాత్రలో వాగ్దేవి రాష్ట్రస్థాయిలో మొదట స్థానంలో నిలవడం పాఠశాలకే గర్వకారణమాని ఉప విద్యశాఖ అధికారిణి పద్మరాణి, హెచ్ఎం పి.లక్ష్మీస్రవంతి అన్నారు. గురువారం స్థానిక ఆంధ్రనంద పాఠశాలలో వివిధ కళాపోటీలలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పద్మరాణి, హెచ్ఎం లక్ష్మీస్రవంత్రిలు మాట్లాడుతూ బుధవారం విజయవాడలో జరిగిన కలోత్సవ పోటీలలో ఏకపాత్రలో వి.వాగ్దేవి ప్రథమస్థానం, జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్‌లో పెయింటింగ్‌లో వి.వసంతసాయి, భార్గవ్‌రామ్, ప్రథమ, ద్వితీయస్థానంలో, కౌశల్ పోటీలలో షేక్ బాజీ, సుదర్శనతేజ, మణికంఠ, మొదటి, రెండవ బహుమతులు సాధించడం గొప్ప విషయమన్నారు. వీరికి గైడ్ టీచర్లుగా పి.వివి సత్యనారాయణ, టి.దస్తగిరి, కె.పద్మజకుమారిలు వ్యవహరించారు. డీఈఓ బహుమతులు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిక్షాటనలో అంగన్‌వాడీలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నియంతపాలనకు పూటగడవని దీనస్థితిలో ఉన్నామని, ధర్మంచేయండి అయ్యలారా, అమ్మలారా అంటూ అంగన్‌వాడీలు వినూత్నరీతిలో బిక్షాటన చేశారు. సీఎం జగన్ పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని చేస్తున్న సమ్మె గురువారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. ఇన్ని రోజులు గడుస్తున్నా నేటికి తమ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం దారుణమని అన్నారు.

'ఒంటికాలి'మీద నిలబడి నిరసన

విశాలాంధ్ర-కూచిపూడి : తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది పోరాటాలను ఉధృతం చేస్తున్నారు. దానిలో భాగంగానే గురువారం నడిరోడ్డు మీద ఒంటికాలిపై నిరసన ప్రదర్శన చేసి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుని హెూదాలో ఒక మాట, ముఖ్యమంత్రి అయిన తర్వాత చెప్పే మాటతో పొంతనలేదని పేర్కొంటూ మా సమస్య తీర్చేవరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదని సూచించారు. గత పది రోజులుగా నిర్వహిస్తున్న అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మొవ్వ మండలంలోని అవురుపూడి, పెదపూడి, నరసంపాలెం కేంద్రాల వద్ద నిరసన తెలిపారు. ఆ కేంద్రాల వద్ద సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలు గర్భిణీలు, బాలింతలు, నిరసన చేశారు.

'యువగళం' చూసి కొడాలికి మతి భ్రమించింది : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : యువగళం సభకు ప్రజల నీరాజనలు చూసి కొడాలి నాని పిచ్చిపట్టి అయనకు తెలిసిన లారీ బాషాను మాట్లాడుతునడని నియోజవర్గ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము మండిపడ్డారు. బుధవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలంలో పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి అయన మాట్లాడుతూ కొడాలి నాని వ్యాఖ్యలు చూస్తుంటే యువగళంకు వచ్చిన ప్రజలను చూసి మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారు. గుడివాడలో ఇసారి వైసిపి సిటు ఉందో లేదో తెలియని కొడాలి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనరన్నారు. ఈ సారి గుడివాడ ప్రజలు మాయలో పడే రోజులు పోయాయన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. విశాఖలో విజయమ్మ ఓడిపోలేదాన్నారు. భోగాపురంలో వచ్చిన అశేష ప్రజానీకాన్ని చూసి వైసీపీ ఎమ్మెల్యేలకి ఓటమికి మానసికంగా సిద్ధమైపోయారు. టిడిపి జనసేన కూటమిని చూసుంటే నానికి భయం వేసుందన్నారు. 2024 ఎన్నికల తరువాత జగన్ రెడ్డితో పాటు జైలుకు వెళ్ళేందుకు కొడాలి నాని సిద్దంగా ఉండాలన్నారు. యవగళం నవశకం సభను విజయవంతం చేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ట్యాబ్‌తో విద్యార్థులకు చదువు సులభతరం

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర ప్రభుత్వం విద్యా కోసం కోట్లాది రూపాయల ఖర్చుచేస్తోందని ట్యాబ్ తో విద్యార్థులకు చదువు సులభతరం అవుతుందని దీనిని విద్యార్థులు మంచి గా ఉపయోగించుకోవాలని ఎమ్యీఓ 2 శ్రీనివాస్ అన్నారు.గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పమిడిముక్కల లో పలు పాఠశాలలకు ట్యాబ్ లో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని యు.పి.,ఉన్నత పాఠశాల లకు 290 ట్యాబ్ లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశామని తెలిపారు.వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అత్యంత విలువైన ట్యాబ్ లు పంపిణీ చేశారని, పాఠశాల లను నాడు నేడు నిధులు తో కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తయారు చేశారని ఆ పాఠశాల లో విద్యార్థులకు కావాల్సిన వసతులు అన్ని సమకూర్చారని ఏ ముఖ్యమంత్రి చేయని పని జగనన్న చేశారని ఇది గమనించి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాల లకు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వైసిపి నాయకులు జి.సీతరామయ్య యంపిటిసి జి.వంశి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమేరాలతో అ సాంఘీక కార్యకలాపాలకు చెక్ : డీఎస్పీ

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో జరిగే అసాంఘీక కార్యకలాపాలకు చెక్కపెట్టేందుకు సిసి కెమెరాలు ఎంతోగానో ఉపయోగ పడతాయాని గుడివాడ డీఎస్పీ పి.కాంత్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద 2టౌన్ పోలీసు, ఆర్‌టిసి, ట్రాఫిక్ పోలీసులు అవుట్ పోస్టులో ఏర్పాటు చేసిన 7 సిసి కెమెరాలను డియస్‌పి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే గుడివాడ బస్టాండ్ సమీపంలో చోరీలు, దొంగతనాలు ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు ఏడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ అంతా కూడా కెమెరాలో నిఘా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ తులసిదర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్‌రావు, అసిస్టెంట్ ఆర్టీసీ మేనేజర్, కంట్రోలర్ కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

పంట అంచనాల ముసాయిదా

విశాలాంధ్ర-కూచిపూడి : మిచౌంగ్ తుఫానుతో కురిసిన భారీ వర్షాలకు ముంపుపాలై దెబ్బతిన్న 15వేల ఎకరాలలో వరి పైరు నష్టం అంచనాల జాబితాలను ఆయా రైతు భరోసా కేంద్రాలలో గురువారం తెలిపారు. రైతులు స్వయంగా వచ్చి తమ యొక్క పంట నష్ట పోయిన వివరాలను పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియపరచవలసినదిగా వ్యవసాయ గ్రామ సహాయకులు సూచించారు. ఈనెల 24న జాబితాను జిల్లా కార్యాలయానికి పంపుతారని ఈ నేపథ్యంలో రైతులు ఏ విధమైన అశ్రద్ధ చేయకుండా తమ పూర్తి వివరాలను పరిశీలించుకొని తప్పు ఒప్పులను సరి చేయించుకోవాల్సిందిగా కోరారు. మండలంలో వరి సాగు అయిన 26వేల ఎకరాలు కాగా కోత కోసిపనమీదగలపైరు కానీ, కోయకుండా నీళ్లలో మునిగిపోయిన పంట గాని 15 వేల ఎకరాలు వరకు ఉందని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ వివరించారు. మొవ్వ-2 రైతు భరోసా కేంద్రం వద్ద మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ ప్రకటించగా ఆయా సచివాలయాల వ్యవసాయ సహాయకులు కవిత, పేరంనాగరాజులు, రైతులు హాజరయ్యారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దీక్షలకు జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు 10 వ రోజు గురువారం ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన తెలియచేస్తూ ఉండగా శేషుబాబు వెళ్ళి అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపారు. 400 సంవత్సరాలుగా జగన్‌మోహన్‌రెడ్డి భాధ్యత మరచి ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను హరించి కేసులతో వేదిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు తన న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 9 రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం వారి డిమాండ్‌లను పరిశీలించకుండా వారి ఉద్యమాన్ని అణచి వేసే దోరణిలో ఆలోచించడం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వ హాయాంలో అంగన్‌వాడీ ఉద్యోగులకు 10500 రూపాయలు గౌరవ వేతనం ఇచ్చేవారని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ ఉద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేశారని, వాటిని ఎందుకు అమలు పరచడం లేదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులను బెదిరిస్తూ విధుల నుండి తొలగిస్తామని ఆందోళన విరమించాలని బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు జగన్‌మోహన్‌రెడ్డి వేదింపులు తట్టుకోలేక ఆత్మహత్యా ప్రయత్నాలు చేయడం వంటి ఘటనలు జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు, వీర మహిళలు పెద్ద ఎత్తున అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ : కరువు, తుపాన్‌లతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి న్యాయం చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభలు గురువారం నందిగామ చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగాయి. మహాసభ సందర్భంగా పాత బస్టాండ్ చౌదరి హెూటల్ దగ్గర నుండి గాంధీ సెంటర్ మెయిన్ బజార్ విజయ టాకీస్ ఎన్టీఆర్ రోడ్డు మీదుగా రైతుపేట చంద్ర రాజేశ్వరరావు భవన్ వరకు రైతు ప్రదర్శన నిర్వహించారు. నాయకులు ఎడ్ల బండిపైకి ఎక్కి ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం దివంగత రైతు నాయకులు సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాసభ ప్రారంభంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పతాకాన్ని రైతు సంఘం సీనియర్ నాయకులు మునగచర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నర్సింహయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మహాసభకు సీనియర్ నాయకులు వీరులపాడు గ్రామ మాజీ సర్పంచ్ వట్టి కొండ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో వక్తలు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక ప్రాణ కోటికి తిండిగింజలను పండించే రైతు ప్రయోజనాలను కాపాడడంలో ఎప్పుడూ రైతన్నకు అండగా ఉండే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు నందిగామలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

85 శాతం పోలింగ్ లక్ష్యంగా అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో కనీసం 85శాతం పోలింగ్ లక్ష్యంగా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపం రోడ్డులో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సిస్టమేటిక్ ఓటర్లు ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కింద ఓటర్లు అవగాహన ర్యాలీని కలెక్టర గురువారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈసీఐ 2011లో స్వీప్‌ను ప్రారంభించిందని, తద్వారా జరిగిన ఎన్నికల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. 2019లో జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో సగటు పోలింగ్ శాతం 85 కాగా, విజయవాడ పరిదిలోని 3 నియోజక వర్గాల్లో 66 శాతం ఉందన్నారు. ఈ నేపథ్యంలో దీన్ని 85 శాతానికి చేర్చేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కును తెలిపి ఉదాసీననతను తొలిగించి ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంతో ఓటు వేసే విధానంపైనా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు నమోదు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓటు మార్పు, ఈవీఎంతో ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటుకు సంబందించి బీఎల్‌వోల నుంచి సమాచారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ డా.పీ.సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అతిదిసింగ్, వీఎంసీ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, వాకర్, కలెక్టరేట్, వీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

యువత రాజకీయాల్లోకి రావాలి

జెడి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-విజయవాడ గాంధీనగర్ : యువత రాజకీయాల్లోకి రావాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ధన, కుల, వంశపారంపర్య రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. గురువారం సాయంత్రం గాంధీ నగర్ లోని ఐలాపురం కన్వెన్షన్ హాలులో అర్ధరాత్రి ఆలోచన అనే కార్యక్రమాన్ని లక్ష్మీనారాయణ నిర్వహించారు. ప్రజా సంఘాలు, రైతులు, వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో రాత్రంతా చర్చలు జరిపారు. అర్ధరాత్రి స్వాతంత్ర్యం వచ్చిన దేశంలో ప్రధాన సంఘటనలన్నీ అర్ధరాత్రి జరిగాయని జేడీ గర్తు చేసారు. అందుకే అర్ధరాత్రి మేల్కొని సమస్యలు తెలుసుకుంటున్నాని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు లేవని అసహనం వ్యక్తం చేసారు. రాజనీతి శాస్త్రాన్ని రాజకీయ శాస్త్రంగా మార్చి ప్రస్తుత రాజకీయ నాయకులు కుటుంబ పాలనకు పాల్పడుతున్నారన్నారు. ఓటర్లను చైతన్యపరిచి ప్రస్తుత రాజకీయాలను సంస్కరించాల్సిన తరుణమిదని చెప్పారు. పరిపాలన విభాగాల్లో పనిచేస్తున్న అధికారులందరూ అన్ని ఫైళ్లను ఆన్లైన్ ద్వారా వెబ్సైట్లో పెట్టాలని, ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులైనప్పుడు పరిపాలనలో ఏం జరుగుతుందనేది ప్రజలకు తెలియాలన్నారు అంతేకాకుండా అవినీతికి అవకాశం లేని ప్రభుత్వాల ఏర్పాటు చట్టాలు చేయాలన్నారు. మేనిఫెస్టోలను ప్రజలే నేరుగా తయారుచేసి వాటిని అమలు చేయగలిగే నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు. భారత రాజకీయ వ్యవస్థలో పలు రకాల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు రాజకీయం అంటే యువత అసహ్యించుకుంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి రాజకీయాలను బాగు చేయాలంటే రాజకీయాలలోకి దిగక తప్పదు అన్నారు. తెలంగాణలో కొల్లాపూర్ నియోజక వర్గంలో పోటీ చేసిన శిరీష అనే బర్రెలక్కకు అందుకే తాను మద్దతు పలికానని జేడీ అన్నారు. చేసానన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా కల్పించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. జేడీతో భేటీలో జాతీయ గిరిజన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, కుంభా ఉదయ్ కుమార్, ప్ కన్వీనర్ పోతిన వెంకట రామారావు, ఆప్ నేత ఫణిరాజ్, ఎస్.వి.ఎస్. లక్ష్మీనారాయణ, ఎకనమిస్ట్ ఏకాంబరం, శర్మ , అంతిమ సంస్కార వేదిక ఛైర్మన్ పులుపుల సాయి, వేద పండితుల బృందాలు తదితరులు పాల్గొన్నారు.

గుంటుపల్లి జెడ్పీ స్కూల్ ప్రాంగణంలో క్షుద్ర పూజలు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : గుంటుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం క్షుద్ర పూజలు నిర్వహించారు. గమనించిన పాఠశాలలోని విద్యార్థులు పాఠశాల హెచ్‌ఎంలకు తెలియజేయడంతో వెంటనే తొలగించేశారు. తొలగించినప్పటికీ అది చూసిన, చూడకుండా వాటిని తొక్కిన విద్యార్థులు మాత్రం భయాందోళనలో ఉన్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. గత కొంతకాలంగా తరచుగా స్కూలు ప్రాంగణంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వీటి వలన విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు భయభ్రాంతులవుతున్నారని పాఠశాల ఆవరణలో బాలికల టాయిలెట్ వెనక నుండి అగంతకులు పాఠశాల గ్రామీణంలోనికి వచ్చిన ఆధారాలు కూడా ఉన్నాయని కోడి కొంగా లాంటి జంతుకలేబరాలతో పాఠశాల కబేలాగా మారిపోతుందని అన్నారు. ఈ విషయంపై విచారణ చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

అంగన్‌వాడీల మానవహారం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె బుధవారం 10 రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, అంగన్వాడీలకు వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ లు కల్పించాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ప్రజాసంఘాల నాయకులు కోటా కృష్ణ, జె వెంకటరావు, దంతాల వెంకటేశ్వర్లు, దాశరధి భాస్కర్, కరిసే రత్నబాబు, సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, జనసేన పార్టీ నాయకులు బాడిచే రామకృష్ణ తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు అంజమ్మ, మధుకుమారి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు సువర్చల, విశాలాక్షి, రత్నకుమారి, మేరీ, నాగచంద్రిక, జానమ్మ, ఉమారణి, లీలామని, శేఖరాణి, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పిల్లలకు డిజిటల్ విద్య

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నేటి పోటీ ప్రపంచంలో ఉన్నతమైన అవకాశాలు పొందేందుకు అవసరమైన అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందించి డిజిటల్ విద్యను అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. పటమటలోని జీడీఈటీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిదిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎయిడెడ్, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న రూ.23 కోట్లు విలువైన 13,118 ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విన్న తరువాత బైజూస్ వీడియో పాఠాలు వింటే కాన్సెప్ట్‌లో మంచి పట్టు సాదించవచ్చన్నారు. లెర్న్-ప్రాక్టీస్-రివైజ్‌కు వీలు కల్పించే 3డీ విజువల్ పాఠాలు ద్వారా నేర్చుకున్న అంశాలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. భవిష్యత్తులో కెరీర్ పరంగా మంచి అవగాకాశాలు అందుకోవాలంటే బాగా చదివేందుకు ఈ ట్యాబ్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, తూర్పు నియోజక వర్గం వైసీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, స్థానిక కార్పొరేటర్ సాంబశివరావు, ఎంఈవో విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్లు, ఎస్పీలు సమీక్షకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఓటర్లు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-24 ఎన్నికల సన్నద్దత కార్యకలాపాలపై ఈనెల 22వ తేదీన 2 రోజులు పాటు నిర్వహించే జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమీక్ష సమావేశానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక నోవాటెల్ హోటల్‌లో కలెక్టర్లు, ఎస్పీల సమీక్ష సమావేశా ఏర్పాట్లును సీఈవో ముఖేష్‌కుమార్ మీనాతో కలిసి కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సమావేశానికి ఎలక్షన్ కమిషనర్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లుతో ఏడుగురు ప్రతినిదుల బృందం న్యూఢిల్లీ నుంచి రానున్న నేపధ్యంలో సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖాధికారులకు మార్గదర్శకాలిచ్చారు. జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు ఎస్ఎస్ఆర్-24 కార్యకలాపాలు, ఎన్నికల నిర్వాహణ ప్రణాళిక తదితర అంశాలపై ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ డా.పీ.సంపత్‌కుమార్, సబ్‌కలెక్టర్ అతిదిసింగ్, డీఆర్‌వో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావుకు సతీవియోగం

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికీ చెందిన కోపరేటివ్ సొసైటి అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు భార్య గుర్రాల రాఘవమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం రాత్రి మృతి చెందారు. తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి వెంకట్రావు నివాసానికి విచ్చేసి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళర్పించి, కుంటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు, జడ్పిటిసి భూక్య గనియ, ఎంపిటిసి కోల నాగమణి, నరసింహారావు వార్డు సభ్యులు షేక్ హుస్సేన్‌బాబు, కాలసాని చెన్నారావు, డి సతీష్ పాల్గొన్నారు

కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ఇంజనీర్ మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మాలాజీ నాగార్జున అకాల మరణం చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయడంతో పాటు తనకున్న అభ్యుదయ భావాలతో ఎంతోమందికి పలు రూపాల్లో సాయిమందించారు. ఉద్యోగుల సమస్యలపై గళమెత్తడంలో ఆయన నిరంతరం ముందుండే వారు. ప్రస్తుతం విశాఖపట్నం జోనల్ కార్యాలయంలో ఏ ఎస్ ఈ ఈ హోదాలో పని చేస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగార్జున చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల మండలి చైర్మన్ డాక్టర్ సమీర్ శర్మ, మెంబర్ సెక్రెటరీ బి. శ్రీధర్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ టీవీఎస్ జీ కుమార్ తో పాటు పలువురు సహోద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కంచికచర్ల లోని ఆయన స్వగృహంలో ఉంచిన మాలాజీ భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : కష్టాల్లో ఉన్న పేదలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని ఉదయభాను స్వగృహంలో ఇటీవల కాలంలో మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన జగ్గయ్యపేట నియోజకవర్గంలోని మాచినేని పాలెం గ్రామానికి చెందిన ప్రసాద్ కు 1 లక్ష 20 వేల రూపాయలు, కంభంపాడు గ్రామానికి చెందిన గూడూరు కృష్ణ రెడ్డి కు 60వేల రూపాయలు, కొనతమాత్మకూరు గ్రామానికి చెందిన అజెండ్ల వేణు బాబుకి 1 లక్ష 30 వేల రూపాయల చెక్కులను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.

చెకుముఖి సైన్స్ సంబరాలు

విశాలాంధ్ర-ఎ కొండూరు : విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో దోహదపడతాయని కంభంపాడు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జద్దు ఆదిశేష అన్నారు. గురువారం కంభంపాడులో జడ్పీ పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెకుముకి సంబరాలు నిర్వహించడం వల్ల విద్యార్థిని విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని తద్వారా వారికి క్రమశిక్షణ అలవడుతంది అనీ అన్నారు ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థులుకు మెమెంటోలను బహుమతులు సర్టిఫికెట్ లను అందజే శారు ఈ కార్యక్రమంలో జ్ఞాన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్ ఎ కొండూరు మండల జేవివి అధ్యక్షులు ఎస్ రామ్ కుమార్ ప్రధాన కార్యదర్శి పి లీలా ల తో పాటు వివిధ పాటశాలలకి చెందిన ఉపాధ్యయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కరోనా నిబంధనలు సడలించాలి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు గుంటుపల్లి రాందాస్. జేఏసీ అధ్యక్షులు ఏజ్ ఎల్ నారాయణ మరియు కోలి పాక బ్రహ్మం గురువారం విజయవాడలో దేవాదయ ధర్మదాయ శాఖ కమీషనర్ ని కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం జేఏసీ నాయకులు అధ్యక్షులు మరియు కళ్యాణ్ కట్ట అధ్యక్షులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ కళ్యాణకట్ట అధ్యక్షులు కొలిపాక బ్రహ్మం మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో దేవస్థానం ఈవో కొన్ని నియమ నిబంధనలు ప్రకారం 60 సంవత్సరాలు నిండిన వారిని కళ్యాణ కట్టకి ప్రవేశం ఆపివేశారు కావున ఇప్పుడు కరోనా లేని సమయం ,కావున ఆ సమయంలో ఆపిన ఐదుగురు ని నాయి బ్రాహ్మణస్తులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజయవాడ దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కలిసి విధుల్లోకి ఆ ఐదుగురు ని తీసుకోవాలని వినతి పత్రం అందించినారు ఈ కార్యక్రమంలో కోలిపాక విరస్వామి, కోలిపాక రామ, ఉప్పు వెంకటేశ్, మార్కపూడి సాయి, అర్జున్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు బంగారు భవిష్యత్తు : ఎమ్మెల్యే మొండితోక

విశాలాంధ్ర-కంచికచర్ల: విద్యార్థులందరూ మంచి భవిష్యత్తు అందుకోవాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చేస్తున్న చేయూత మరువలేనిదని ఇది విద్యారంగంలో సుదినం అని సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్యాంసంగ్ లాప్టాప్ లు పంపిణీ చేయడం రాష్ట్ర చరిత్రలో నవ విద్యాశకమని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అభివర్ణించారు. గురువారం కంచికచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ కంచికచర్ల మండల పరిధిలో కంచికచర్ల- 123,పరిటాల-79, గండేపల్లి-64,పేరకలపాడు -14, కొత్తపేట -7, పెండ్యాల - 2 మొత్తం 290 ట్యాబులు రావడం జరిగిందని, వాటిని విద్యార్థుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న సహాయ సహకారాలు కుటుంబాలకు ఆర్థిక చేయుత అందిస్తు సంపూర్ణంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, జెడ్ పి టి సి వేల్పుల ప్రశాంతి, మండల విద్యా శాఖాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు పి. సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు వేల్పుల శ్రీనివాసరావు,వార్డు సభ్యులు చట్టి పద్మ, బర్రె శంకర్రావు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ : ఎంపీపీ గాంధీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలోని కొల్లికోళ్ళ గ్రామం లో కొత్తా నరసయ్య మరియు రోశమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిషోర్ తో కలిసి" ట్యాబ్ లను "పంపిణీ చేసిన పెనుగంచిప్రోలు ఎంపీపీమార్కపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో యన్.టి.ఆర్ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, జిల్లా గ్రామీణాభివృద్ధి కమిటీ మెంబర్ మరియు పెనుగంచిప్రోలు జడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి.ఎంపీడీఓ సాయి హర్ష ,ఎం ఇ ఓ.రవీంద్ర నాయక్ , స్కూల్ ప్రధానోపాధ్యాయు లు శ్రీనివాసరావు ,దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బెజవాడ శ్రీనివాసర రావు., విద్యా కమిటీ చైర్మన్ నంబూరి మాధవరావు ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యాయం కాదని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ అధ్వర్యంలో పలు రాజకీయ పక్షాలతో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసి తమ ఏకైక అజెండా విభజన హామీలు,ప్రత్యేక హోదా సాధనే లక్ష్యంగా ముందుకుసాగుతామని ఆల్ ఇండియా జై హింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నాగిరెడ్డి దశరథరామ్ రెడ్డి తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జైహింద్ పార్టీ ఆధ్వర్యంలో యునైటెడ్ ఫ్రంట్ ఆవిర్భావ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పార్టీకి ఏకైక అజెండా ప్రత్యేక హెూదా ,విభజన హామీలు సాధించటమే లక్ష్యంగా రానున్న ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్ళతామన్నారు.పార్లమెంట్ లో తలుపులు మూసి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించిందని అది చెల్లదన్నారు.కాంగ్రెస్ పార్టీ విభజించు పాలించు అనేది వారి వారసత్వమన్నారు.అత్త విభజన చేయలేదు, కోడలు చేసిందని ఎద్దేవ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది బలము కాదని, కేసీఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసిన మాత్రమేనని అన్నారు. మన్మోహన్ సింగ్ రాజ్యసభలో ప్రత్యేక హెూదా ఇస్తామని, విభజన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారాని, వైసిపి పార్టీ సిబిఐ కేసులకు భయపడి జైలుకు భయపడి ప్రత్యేక హెూదా కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం లేదన్నారు. గతంలో టిడిపి కూడా అడగకుండా ప్యాకేజీకి ఒప్పుకుందన్నారు.కులాన్ని, ధనాన్ని ఎన్నికలలో అంశంగా వాడుకుంటున్నారని, ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. జేడీ లక్ష్మీనారాయణ వంటివారు నీతిగా ఉన్నారని ఆయనకు కూడా ఓటు వేయరన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రత్యేక హెూదా విభజన హామీలు సాధించలేకపోయాయని విమర్శించారు.అనంతరం యునైటెడ్ ఫ్రంట్ కార్యనిర్వాహకవర్గం సభ్యులుగా ఆల్ ఇండియా జైహింద్ పార్టీ నుండి నాగిరెడ్డి దశరథ రామిరెడ్డి, నవతరం పార్టీ నుండి రావు సుబ్రహ్మణ్యం, నేషనల్ నవ క్రాంతి పార్టీ నుండి శ్రీనివాసరావు,జన సహాయక శక్తి పార్టీ నాయకులు షేక్ ఉమర్ భాష,ఆల్ ఇండియా ప్రజా కాంగ్రెస్ లామ్ జై బాబు,ఆమ్ ఆద్మీ పార్టీ కందుల పరమేష్ నవరంగ్ కాంగ్రెస్ షేక్ జలీల్ ఉన్నారు.

CHANGE OF NAME

I, **BEZAWADA VENKATESWARA RAO** (OLD NAME), **S/o. KONDAIAH,** R/o. D.No. 74-24-15/1, Flat No.9, Y. Appa Rao Street, Ashok Nagar, Vijayawada- 520007, A.P. I have Changed my name as **BEZAVADA VENKATESWARA RAO (NEW NAME), S/o. KONDAIAH,** Hereafter, my name is Known as **BEZAVADA VENKATESWARA RAO (NEW NAME), S/o. KONDAIAH.**

CHANGE OF NAME

I, **BEZAWADA PRASANNA LAKSHMI** (OLD NAME), **W/o. VENKATESWARA RAO,** R/o. D.No. 74-24-15/1, Flat No.9, Y. Appa Rao Street, Ashok Nagar, Vijayawada-520007, A.P. I have Changed my name as **BEZAVADA PRASANNA LAKSHMI** (NEW NAME), **W/o. VENKATESWARA RAO,** Hereafter, my name is Known as **BEZAVADA PRASANNA LAKSHMI** (NEW NAME), **W/o. VENKATESWARA RAO.**

IN THE COURT OF THE HON'BLE 2nd ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P.NO.26/2023

Between:
Smt. Tambi Padma ... Petitioner
AND
Bojjagani Lakshmi Prasanna and 9 others ... Respondents

To,
1. Bojjagani Lakshmi Prasanna, W/o. Siva Krishna, R/o. Door No.24-9/1-90, Ramakoti Maidanam, Paptla vari Street, Gandhi Nagar, Vijayawada-3 - R1.
2. Gollagani Sandhya Rani, W/o. Ganesh, R/o. Door No.24-9/1-90, Ramakoti Maidanam, Paptla vari Street, Gandhi Nagar, Vijayawada-3 - R2.
3. Sudukundi Sankar, R/o. Door No.43-121-6/1, Singh Nagar, Krishna Hotel Centre, Vijayawada-15 -R8.

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్స్ అయిన R1, R2 మరియు R8 అయిన మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా మీ యొక్క హాజరు నిమిత్తము ది.24-01-2024న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీ ముగ్గురు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది.24-01-2024

వి. ఉమామహేశ్వరరావు, అడ్వకేట్
భానునగర్, బిఆర్‌టిఎస్ రోడ్ దగ్గర, విజయవాడ-11

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ **పుష్పల కృష్ణారావు గారి కుమారుడు పుష్పల ఉమా వెంకట నాగ సత్యవరప్రసాద్ గారు** NTR జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాక, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామ రీ సర్వే నెం. 542/బి, పాత డోర్ నెం. 11-162, కొత్త డోర్ నెం.11-3, అసిస్మెంట్ నెం.5374 దాఖలా **242** చ॥గ॥లలో పడమర వైపు 120 చ॥గ॥లులో స్థిరాస్థి స్థలమున్నూ సదరు స్థలములో నిర్మించబడిన R.C.C బిల్డింగును NTR జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామం, డోర్ నెం. 11-162 కాపురస్తురాలు **పెనుమత్స బోస్ అనే సుబాస్ చంద్రబోస్ గారి భార్య పెనుమత్స లలితమ్మ గారికి** దస్తావేజు నెం.2758/2011 ద్వారా సంక్రమించిన ఆస్తిని వారివద్దనుండి కొనుగోలు చేయుటకు ఎగ్రిమెంటు చేసికొని ఉన్నారు.

షెడ్యూల్ : తూర్పు: శ్రీరాములు గారి అస్తి, **దక్షిణం:** కుక్కమళ్ళ సొర్రాజు గారి అస్తి, **పడమర :** వినోలియా రెసిడెన్సీ, **ఉత్తరం:** 16.5 అడుగుల వెడల్పు గల పంచాయితీ రోడ్డు. యీ నాలుగు హద్దులు మధ్య గల 120 చ"గ" లు లేక 100.332 చ. మీ. స్థిరాస్తి నివేశన స్థలము మరియు సదరు స్థలములో నిర్మించిన RCC బిల్డింగ్ సహా.

పై అస్తి మీద ఎవరేని వ్యక్తి (లు), సంస్థ (లు) లేదా ఎవరికైనా హక్కు, టైటిల్, క్లెయిమ్ లేదా ప్రయోజనం ఉన్నా లేదా వాటిని కలిగి యున్నట్లు ప్రకటిస్తున్న, వారు 7 రోజుల్లోగా తమ క్లెయిమ్(లు)కు మద్దతుగా అన్ని సంబంధిత డాక్యుమెంట్లుతో దిగువ సంతకం దారును సంప్రదించవచ్చును . సదరు గడుపు ముగిసిన తర్వాత అందిన ఎట్టి క్లైములు అంగీకరిచబడవు, మరియు సదరు లావాదేవీలకు ఎలాంటి అక్షేపణలు లేవని భావించబడును మరియు నా నాక్లయింట్ పైన తెలిపిన యజమానితో పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన సదరు కొనుగోలు వ్యవహారంలో ముందును సాగుతారు.

సం/- పులి శ్రీనివాసరావు, అడ్వకేట్
డోర్ నెం.41-20/5-55,
కల్పన ప్రింట్స్ రోడ్డు, కృష్ణలంక,
విజయవాడ - 520013.
సెల్ : 9553527999

పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తా చాటనున్నారు : మంత్రి జోగి రమేష్

విశాలాంధ్ర-పెడన : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అంతర్జాతీయ వేదికపై తమ సత్తా చూపించే సువర్ణ అవకాశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారని మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు.వరుసగా రెండో ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్లు ఉచిత పంపిణీ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పెడన పట్టణంలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పెడన నియోజకవర్గం లోని మొత్తం 56 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 1,787 మంది విద్యార్థులకు 5 కోట్ల 71 లక్షల 84 వేల రూపాయల విలువైన ట్యాబులు ఉచితంగా అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ స్థానిక బట్ట జ్ఞానకోటయ్య ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కటకం నాగకుమారి ప్రసాద్, ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి రామానాయుడు, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు అయుబ్ ఖాన్, వైస్ చైర్మనలు మహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, పెడన మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, నియోజకవర్గ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి బళ్ల గంగయ్య, సచివాలయం కన్వీనర్ మతిన్ ఖాన్ కౌన్సిలర్లు మెట్ల గోపి, బాబులాల్, శిరివెళ్ల జయేష్, రాహేతున్నిసా, పెడన మండలం పార్టీ కార్యదర్శి పామర్తి సాంబశివరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దావు బైరవలింగం, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు కోడూరు శ్రీనివాసరావు, ముత్యాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంని కలిసిన ఎలమంచిలి ప్రవీణ్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ క్రిస్మస్ ఉట్టిపడేలా స్టార్ ఆకారంలో రూపొందించిన ప్రత్యేక పుష్పగు చ్ఛాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డికి బహూకరించి క్రిస్మస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాఖ మాత్యులు మెరుగు నాగార్జున , రెవరెండ్ గ్యార హనోక్, బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు బిషప్ బాలరాజు, కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ కోశాధికారి బిషప్ విక్టర్ పాలు బిషప్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

జీ తెలుగు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ లో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా 24 సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందనీ సంస్థ ప్రతినిధులకు ఒక ప్రకటనలో తెలిపారు.అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారన్నారు. మహేష్ బాబు పి దర్శకత్వం,యూవీ క్రియేషన్స్‌నిర్మాణంలోలో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించిందన్నారు. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ జీతెలుగులో సినిమాప్రసారంసమయంలో ఛానల్ ఒక ఆకర్షణీయమైన పోటీని నిర్వహిస్తోందన్నారు. సినిమా ప్రసారం అంతటాప్రేక్షకులుఐదుప్రశ్నలకుసమాధానంఇవ్వాల్సిఉంటుందన్నారు. ఈ కాంటెస్ట్లో పాల్గొనేందుకు వీక్షకులు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయవచ్చు లేదా ఇచ్చిన నెంబర్కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చన్నారు. ప్రతిప్రశ్న తరువాత లక్కీ విజేతలకు అద్భుతమైన బహుమతులు అందజేస్తారనీ వివారించారు.

ఇసుజు ఐ-కేర్ శీతాకాల శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : ఇసుజు మోటర్స్ ఇండియా, తమ వార్షిక ఇసుజు ఐ-కేర్ వింటర్ సర్వీస్ క్యాంప్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది ఇసుజు డి-మాక్స్ పికప్, ఎస్యూవీల శ్రేణిలో కస్టమర్‌లకు ఆకర్షణీయమైన ప్రయోజనాలను, నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది. ఇసుజు సర్వీస్ 'కేరింగ్ నెవర్ స్టాప్స్', ఈ శీతాకాలంలో ఇసుజు కస్టమర్‌లకు చురుకైన సేవ, యాజమాన్య అనుభవాన్ని అందించాలనే నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఇసుజు కేర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఈ శీతాకాలపు శిబిరం అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్‌లలో ఈ నెల 18 నుండి 23 వరకు నిర్వహించబడుతుంది. ఈ కాలంలో, కస్టమర్‌లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

బిస్క్ ఫార్మ్ బ్రాండ్ అంబాసిడర్ గా రష్మిక మందన్న

విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్) : భారతదేశంలోని ప్రముఖ బిస్కట్, బేకరీ బ్రాండ్లలో ఒకటైన బిస్క్ ఫార్మ్ ప్రముఖ నటి రష్మిక మందన్నను తమ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్నట్లు ప్రకటించింది. వైవిధ్యమైన, అవార్డ్- గెలుచుకున్న నటి రస్కిట్ బ్రాండ్ యొక్క ముఖచిత్రంగా వ్యవహరించనున్నారు. ఒక ఖచ్చితమైన టీ-టైమ్ భాగస్వామి రస్కిట్, నాలుగు వేరియంట్లలో రుచికరమైన కరకరలాడే కాల్చిన టోస్ట్ ను అందిస్తుంది. రష్మిక మందన్న ఇప్పుడు తమతో కలవడంతో, బ్రాండ్ మార్కెట్లో గణనీయమైన సంచలనాన్ని సృష్టించడానికి, భారతదేశం అంతటా ఇంటి పేరుగా మారాలనే తపనతో కొత్త ఎత్తులకు ఎగరడానికి బిస్క్ ఫార్మ్ సిద్ధంగా ఉంది.

భివాండి మెగా గేట్‌వేని ప్రారంభించిన డెలివరీ

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశపు అతిపెద్ద పూర్తి సమీకృత లాజిస్టిక్స్ ప్రొవైడర్ అయిన డెలివరీ లిమిటెడ్ భివాండిలో తన అతిపెద్ద మెగా-గేట్‌వేని విజయవంతంగా ప్రారంభించింది. 1,200,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన భివాండి ట్రక్కింగ్ టెర్మినల్ భారతదేశంలోని అతిపెద్ద లాజిస్టిక్స్ సౌకర్యాలలో ఒకటి. ఆటోమేటెడ్ హబ్, క్రమబద్ధీకరణ, రిటర్న్‌లు, సరుకు రవాణా కార్యకలాపాలను డెలివరీ పార్సిల్, పార్ట్-ట్రక్‌లోడ్ సరుకు రవాణా వాల్యూమ్‌ను ఏకకాలంలో నిర్వహించగల సామర్థ్యాన్ని మిళితం చేస్తుంది. ఆటోమేటెడ్ గేట్‌వే 196 డాకింగ్ స్టేషన్‌లను కలిగి ఉంది. 8,000 టన్నులకు పైగా సరుకు రవాణా చేయడానికి రూపొందించబడింది. డెలివరీ రూపొందించిన సదుపాయం ద్వారా ప్రతి 54 సెకన్లకు ఒక వాహనం చొప్పున ప్రతిరోజూ 1600 వాహనాలు ప్రయాణిస్తాయి. ఫెసిలిటీ ఆటోమేషన్ సిస్టమ్, ఫాల్కన్ ఆటోటెక్ (డెలివరీ ఇన్వెస్ట్ చేసిన కంపెనీ)చే అభివృద్ధి చేయబడి, అమలు చేయబడింది. ఇది 1.8 కి.మీ ఇంటిగ్రేటెడ్ డబుల్-డెక్ క్రాస్-బెల్ట్ సార్టర్‌లను కలిగి ఉంటుంది. 5 కి.మీ.లకు పైగా మెటీరియల్ రవాణా వ్యవస్థలను కలిగి ఉంది. గంటకు 32,000 షిప్‌మెంట్ లు, 17,000 ఫ్రైట్ యూనిట్లను ప్రాసెస్ చేయడానికి వీలైన ఏర్పాట్లు ఉన్నాయి. డెలివరీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాహిల్ బారువా ఈ టెర్మినల్ ప్రారంభానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు.

ఎక్సరే కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఎక్సరే సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ సర్వసభ్య సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంస్థ అధ్యక్షుడిగా కొల్లూరి, ప్రధాన కార్యదర్శిగా బోడి ఆంజనేయరాజు, కోశాధికారిగా చామర్తి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా కందికొండ రవికిరణ్, పొత్తూరి సీతారామారావు, అప్పన వెంకట సత్యసాయిబాబు, గుర్రం ఏడుకొండలు, డాక్టర్ బ్రహ్మాదేశం వసంత కుమార్, కార్యవర్గ సభ్యులుగా కొల్లూరి కనకవల్లి, నాగ మల్లిక, సాంస్కృతిక కార్యదర్శిగా అల్లూరి సత్య శ్రీనివాసరాజు, కె జె చంద్రరావు, వెంట్రప్రగడ సర్వేశ్వరరావు తదితరులు ఎన్నికైనట్లు కార్యదర్శి ఆంజనేయరాజు తెలిపారు.

'విజయక్రాంతి'లో సెమిక్రిస్మస్

విశాలాంధ్ర-చల్లపల్లి : ధైర్యంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్(ఐ.వి.ఎం-పురిటిగడ్డ) డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. చల్లపల్లిలోని విజయ క్రాంతి కళాశాలలో గురువారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ మత్తి శివరామ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వేములపల్లి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువులో గాని, చేసే పనిలో గాని భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకొని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేసే వారికి మాత్రమే భగవంతుడి సహాయం అందుతుందని వారే విజయం సాధిస్తారని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గడచిన కాలాన్ని ఎవరూ వెనక్కి తిరిగి తీసుకురాలేరని, ఎంత డబ్బు ఉన్నా పోయిన సమయాన్ని కొనలేమని అందుకే ప్రతి ఒక్కరూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టిన ధీరుభాయ్ అంబానీ తన సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎలా విస్తరించారో విద్యార్థినీ విద్యార్థులకు వివరించి ప్రేరణ కలిగించారు. ప్రతి ఒక్కరూ తాము ఎదగటంతో పాటు మరింత మంది అభివృద్ధి చెందేందుకు సహకారం అందించాలని అప్పుడే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. అందుకు ఉదాహరణగా లివింగ్టన్ జీవిత విశేషాలను వివరించారు. బలహీనుడు బలాన్ని కనుగొన్నప్పుడే గొప్పవాడు అవుతాడని రిటైర్డ్ ఉపాధ్యాయులు మాదివాడ రాజరత్నం అన్నారు. ఆశకు నిగ్రహము ఉన్నప్పుడే చేసే పని సవ్యంగా సాగుతుందని అవనిగడ్డకు చెందిన దైవ సేవకులు జోయల్ పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు ఆలపించిన పలు గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్ లను ఉచితంగా పంపిణీ చేశారు. గంపలగూడెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగులమూడి .శ్రీలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ట్యాబుల పంపిణీ ప్రారంభించారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 564 మంది విద్యార్థులకు ఈ విడత ట్యాబ్ల లు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు ట్యాబులను సద్వినియోగపరచుకొని మంచి విజ్ఞానాన్ని పొందాలన్నారు. జడ్పీటీసీ సభ్యులు కోట. శామ్యూల్, సర్పంచ్ వేముల. కస్తూరి, వైసీపీ మండల అధ్యక్షుడు చావా. వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు కొత్త గుండ్ల. నరసింహారావు ,నాయకులు గోగులమూడి. చెన్నకేశవరెడ్డి, కొత్తగుండ్ల. వంశి, అల్లు. కృష్ణారెడ్డి, కోట. సునీత, మందపాటి. ఉమామహేశ్వర రెడ్డి, గౌరసాని. శ్రీనివాస్ రెడ్డి, నల్లగట్ల. బాలు, వై .చిన్న రామిరెడ్డి, దుంప. వెంకటరెడ్డి, ఎంఈఓ పీవీడీఎల్. నరసింహారావు,కేజీబీవీ ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రేవు. శైలజ, గంపలగూడెం హైస్కూల్ హెచ్ఎం. క్రిస్టాఫర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): స్థానిక 46వ డివిజన్, భీమన్నవారిపేట, పాల ఫ్యాక్టరీ క్వార్టర్స్ వద్ద, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాయన నరేంద్ర ఆధ్వర్యంలో, 47వ డివిజన్, చిట్టి పార్క్ వద్ద స్థానిక కార్పొరేటర్ గోదావరి గంగ, గోదావరి బాబు ఆధ్వర్యంలో పై రెండు ప్రాంతాలలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి, శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్ పేదలకు వివిధ రూపాల్లో సేవ చేయటం గన్మోహన్ రెడ్డికి చాలా ఇష్టమని అన్నారు. అందులో భాగంగా రాష్ట్రనేత జగన్ పుట్టినరోజు సందర్భంగా మీరు భాగ్యలక్ష్మి నరేంద్ర దంపతులు, గోదావరీ గంగా బాబు దంపతులు ఆధ్వర్యంలో పేదలైన చిరు వ్యాపారస్తులకు అండగా నిలిచి, పుట్టినరోజు కానుకగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ లు కట్ చేసి, పేదలకు చీరలు, పండ్లు, చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు పంపిణి చేయటం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో 46 డివిజన్ కార్యకర్తలు వెన్నం రజినీ, అన్నేపాక నాగబాబు, శ్యామ్, మురళీ నాయక్, చల్లా దుర్గారావు, మస్తాన్ రావు, గుర్రం ప్రసాద్, సోమి శ్రీనివాస్, 47వ డివిజన్ కార్యకర్తలు కట్ట ఆంజనేయులు, వై అమర్ బాబు, కామళ్ళ జోజి, నక్క ప్రభుదాసు, కడిమెళ్ళ కాళీ, కడిమెళ్ళ చిన్న కాళీ, మద్దిరాల కమలాకర్, దేరంగుల రమణ, ఎర్రజర్ల మురళి, తాండ్ర ఇంద్ర, కామళ్ళ కిషోర్, దుద్దుకూరు శివ, పొట్లూరి శివ, ఎర్రమల రవి, పగిడిపల్లి పెద పాండు, విజయలక్ష్మి, నన్నుం దుర్గ, నాన బాల దేవి, బెవర సాయి తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పేద,బడుగు,బలహీనవర్గాల ముఖ్యమంత్రి జననేత జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఇటువంటి వ్యక్తి మరిన్ని జన్మదిన వేడుకలును జరుపుకుని పేదవర్గాలకు సేవ చేయలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద దగ్గర జగనన్న సంక్షేమ పథకాలతో తయారు చేయించిన 52 కేజీల భారీ కేకును పార్టీ శ్రేణులు సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం సెంట్రల్ నియోజకవర్గం లో పలు డివిజన్ ల నందు వైఎస్ఆర్ శ్రేణులు నిర్వహించిన జగనన్న జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోట శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్త యోనా రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోట శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జన నేత జగన్ అన్న జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు అన్నారు సెంట్రల్ నియోజకవర్గంలో వాడవాడలా పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు నడుమ పెద్దఎత్తున జరుపుకున్నామన్నారు. కేకులు కట్ చేయడంతోపాటు, చీరలు పంపిణీ, మొక్కలు నాటడం, అనాధాశ్రమం వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం వాగ్దానాలు అమలు చేయడంతో పాటు పారదర్శకమైన పరిపాలన అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 61వ డివిజన్ అధ్యక్షులు బల్లం కిషోర్, నగర నాయకులు ఎండి రహీం, నక్క సుబ్బారెడ్డి, కైకాల శరన్, వరికుటి నాగిరెడ్డి, టెక్యం కృష్ణ, అన్నపురెడ్డి రామిరెడ్డి, భరద్వాజ, ముత్యాల కరుణాకర్, మురికిపూడి కోటి, కోలా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండలంలో 8 వ తరగతి చదువుతున్న 290 మంది విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌లను పింపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్షలలో ఉన్నత ఫలితాలు సాధించేందుకు జిల్లా పరిషత్ నిధులతో జగనన్న స్ఫూర్తితో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ ట్యాబ్‌లను ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య 20 వ తేది బుధవారం కాకినాడ ఆర్.జె.డి.ఎస్ కార్యాలయం నుండి తీసుకురాగా వాటిని పంపిణీ చేయడం జరిగిందని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండలంలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 315 ట్యాబ్‌లను పంపిణీ చేయగా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి స్టడీ మెటీరిల్‌ను మండలంలోని వ 346 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మునారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్, ఎం.ఇ.ఒ ఎన్ శివశంకరరావు, ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీసాయి మందిరంలో అన్నదానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : లక్ష్మీసాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నారు. 3 వ వార్డులోని నూతనంగా నిర్మాణం చేపట్టనున్న లక్ష్మీ సాయి మందిరంలో గత నూట ఎనిమిది రోజులుగా సాయి బాబా వారికి లక్ష్మీ అమ్మవారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం 108 మంది భక్తులకు తగ్గకుండా అన్నదానం నిర్వహిస్తున్నారు. త్వరలో ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేవు

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేవని నగర పాలక సంస్థ కమిషనర్, 80 సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నగరంలోని బారిస్టర్ స్ట్రీట్, సూర్యారావుపేటలోని దుర్గా రెసిడెన్సి అపార్టుమెంట్‌లో ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్‌ను కమిషనర్ గురువారం పరిశీలించారు. డిసెంబర్ 7 2023న జరిగిన పొలిటికల్ పార్టీ సమావేశంలో టీడీపీ ప్రతినిధులు సర్వే సక్రమంగా జరగడం లేదని చేసిన ఫిర్యాదు మేరకు కమిషనర్ డోర్ టు డోర్ సర్వే పక్కాగా నిర్వహించేందుకు స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం స్పెషల్ టీమ్‌ల నివేదికను 80 సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అయిన కమిషనర్‌కు డిసెంబర్ 9న సమర్పించారు. ఆ నివేదిక ఆధారంగా 191 పోలింగ్ కేంద్రం పరిధిలో ఏఈఆర్‌వో, బూత్ లెవెల్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో డోర్ టు డోర్ వెరిఫికేషన్ చేసి అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడి సర్వే నివేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వేలో స్పెషల్ ఆఫీసర్లు సమర్పించిన నివేదిక, ఈఆర్‌వో నివేధిక డోర్ టు డోర్ వెరిఫికేషన్ ద్వారా తెలుసుకున్న సమాచారం సరైనవన్నారు. ఈ పర్యటనలో ఎస్ఇ, ఏఈఆర్ఓ రామమోహన్‌రావు, టీడీపీ నాయకులు నవనీతం సాంబశివరావు, టీమ్ స్పెషల్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, టీడీపీ ప్రతినిధులు గాజుల రవి, గడ్డం రాజు, బీఎల్వోలు, వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

రాజకీయాల ప్రక్షాళన ఆవశ్యకత ఉంది

విశాలాంధ్ర-విజయవాడ : 75 ఏళ్ల దేశ స్వాతంత్ర్య చరిత్రలో చూస్తే రాజకీయాలలో అనేక మార్పులు వచ్చాయని, లౌకిక రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలు అంతరించి పోతున్నాయని, ఇటువంటి తరుణంలో రాజకీయాల ప్రక్షాళన ఆవశ్యకత ఉందని, అందులో వరిష్ఠ పౌరుల బాధ్యత ఉందని నగర పాలక సంస్థ పూర్వ మేయర్ జంధ్యాల శంకర్ ఉద్ఘాటించారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం స్థానిక బందరు లాకులు సమీపంలోని కార్యాలయం నందు జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న శంకర్ ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యతపై మాట్లాడుతూ చట్టసభలు అంటే గౌరవం పోతుందని సంక్షేమ పథకాలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. కోటీశ్వరులు కార్పొరేట్ వర్గాల చేతుల్లో రాజకీయాలు వ్యాపార మయం అయ్యాయని అవేదన వ్యక్తం చేశారు. పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధులు అంటే అందరికీ ఒక చులకన భావన ఉందని వాళ్లేమి చేయలేరని ధీమా ఉందని వృద్ధుల ఓట్లు మాత్రం కావాలని అవేదన వ్యక్తం చేశారు అసెంబ్లీ పార్లమెంట్ లో ఎక్కువ భాగం 60 యేళ్ళ పై బడిన వారే ఉన్నప్పటికీ రైలు ప్రయాణంలో వృద్ధులకు రాయితీలు మాత్రం ఇవ్వక పోవడం బాధాకరం అన్నారు. సంఘం అధ్యక్షులు వేమూరు బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక కార్యదర్శి కోట ప్రసాదరావు, శీలం నాగార్జున ప్రసంగించారు. ఈ సందర్భంగా తంతి తపాలా శాఖ పౌరులకు విశేష మైన సేవలందిస్తున్న ప్రత్తిపాటి రామయ్య ను సత్కరించారు. కార్యక్రమంలో కొల్లిపర రామ్మోహనరావు, నాదెళ్ల సుమతిదేవి తదితరులు పాల్గొన్నారు.

కేవీ 1లో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక సత్యనారాయణపురం కేంద్రీయ విద్యాలయం నం.1లో గురువారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైల్వే సీనియర్ డీపీఓ మురళీధర్ స్పోర్ట్స్‌ను ప్రారంభించి అనంతరం విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. క్రీడల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రైమరీ జూనియర్ సబ్ జూనియర్ మూడు విభాగాల వివిధ క్రీడా పోటీలు నిర్వహించటం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని తిలకించి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆదిశేష శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25న అరుణాచలంకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసు

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గ, దివిసీమ ప్రాంత గ్రామాల ప్రజలు మరియు భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసి ప్రతి నెల పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షణ కోసం ప్రత్యేక సర్వీసు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు గురువారం విలేకరులకు తెలిపారు. 25 వ తేది సాయంత్రం 5 గంటలకు అవనిగడ్డ నుండి సర్వీసు బయలు దేరి రేపల్లె, కాణీపాకం, అర్ధవీడు, సిరిపురం, అరుణాచలం వెళ్ళి 26 వ తేది పౌర్ణమి రోజు దైవదర్శనం మరియు అరుణాచల గిరి ప్రదక్షణ చేసుకున్న అనంతరం కంచి విష్ణు కంచి, కామాక్షమ్మ గుడి, తిరుతుని, శ్రీకాళహస్తి, దేవాలయాల దర్శనం అనంతరం అవనిగడ్డ కు 28 వ తేది గురువారం చేరుకుంటుందన్నారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసు రిజర్వేషన్ సౌకర్యం కలదని, ముందు సీట్లు కావలసిన వారు త్వరగా రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. ఈ బస్సుకు టికెట్లు ఆన్‌లైన్ ద్వారా కానీ, ఎటిబి ఎజెంట్ల వద్ద కానీ రిజర్వేషన్ కౌంటర్ వద్ద కానీ పొందవచ్చని ఒకొక్కరికి 3 వేల రూపాయలు బస్సు చార్జీ అని రిజర్వేషన్ కౌంటర్ ఫోన్ నెంబర్ 7036335079 ను సంప్రదించాలన్నారు.